




ప్రజా **రిపబ్లిక్**
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 312 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/- | శనివారం14 జూన్ 2025

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# ఎయిరిండియా విమాన ప్రమాదం..
# తోక భాగంలో మృతదేహం..!

**ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరో మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలంలో గుర్తించారు.**

అహ్మదాబాద్, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): గుజరాత్లోని అహ్మదాబాద్లోని ఎయిరిండియా విమానం కుప్పకూలిన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు అధికారులు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ఈక్రమంలోనే శనివారం ఉదయం శిథిలాలను తొలగిస్తుండగా విమానం తోక భాగంలో మృతదేహాన్ని గుర్తించారు.

గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే విమానాశ్రయం సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కుప్పకూలిన సంగతి తెలిసిందే. దీంతో దాదాపుగా విమానం మంటల్లో కాలిపోగా.. తోకభాగం మాత్రం భవనంపై చిక్కుకుపోయింది. శనివారం ఉదయం వాటిని తొలగిస్తుండగా.. ఓ మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది గుర్తించారు. అది విమానంలో విధులు నిర్వర్తించిన ఎయిర్హోస్టెస్లో ఒకరి మృతదేహం అని అధికారులు వెల్లడించారు.



### మే డే.. నో పవర్: పైలట్ చివరి మాటలు

మరోవైపు ప్రమాదానికి ముందు పైలట్ చివరి మాటలకు సంబంధించిన ఓ ఆడియో సందేశం బయటికొచ్చింది. కేవలం ఐదు సెకన్ల మెసేజ్ అది. అందులో ఎయిరిండియా సీనియర్ పైలట్ కెప్టెన్ సుమిత్ సబ్రావల్.. 'మేడే.. మేడే.. మేడే.. నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్' అని మెసేజ్ ఇచ్చారు. ఆ వెంటనే విమానం కూలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై కేంద్ర పౌరవిమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు అత్యున్నత కమిటీని ఏర్పాటుచేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 274కు చేరిన సంగతి తెలిసిందే.

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదం దురదృష్టకరం:పవన్ కల్యాణ్

**శ్రీకాకుళం జిల్లాలోని కూర్మ గ్రామంలోని ఆధ్యాత్మిక మందిరంలో అగ్నిప్రమాదం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.**

హిరమండలం, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): శ్రీకాకుళం జిల్లాలోని కూర్మ గ్రామంలోని ఆధ్యాత్మిక మందిరంలో అగ్నిప్రమాదం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అది ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించే గ్రామమని తెలిపారు. మూడు రోజుల క్రితం ఆధ్యాత్మిక మందిరంలో అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. మంటల ధాటికి భక్తులు పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు దగ్ధమయ్యాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.



66 ఆధ్యాత్మిక మందిరం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. ఈ ఘటనపై పోలీసులు లోతుగా విచారణ చేయాలి. ఘటనపై అనుమానాలు ఉన్న దృష్ట్యా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి. గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడాలి. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లలో ఉంటున్నారు. గ్రామ పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ కల్యాణ్ కోరారు.

## నా తండ్రీ ప్రమాదంలోనే మరణించారు..
## వారి బాధ అర్థం చేసుకోగలను: రామ్మోహన్ నాయుడు

**అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమాన ప్రమాదంపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.**

ఢిల్లీ, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు.



ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్ బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీసు తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం" అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు.

### 650 అడుగుల ఎత్తుకు వెళ్లగానే కూలిపోయింది: పౌరవిమానయాన శాఖ కార్యదర్శి

విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. " అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్వపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం" అని ఆయన వివరించారు.

## మరోసారి ఏఐజీ ఆసుపత్రికి కేసీఆర్

**మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ శనివారం మరోసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల కోసం అక్కడికి చేరుకున్నారు.**



హైదరాబాద్, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ శనివారం మరోసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల కోసం అక్కడికి చేరుకున్నారు. మరోవైపు సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా కేసీఆర్ శుక్రవారం కూడా ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఆసుపత్రికి వచ్చిన ఆయన.. గంట పాటు అక్కడే ఉన్నారు. ఏఐజీ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్కు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు పలు సూచనలు చేసినట్లు తెలుస్తో

## నిధులు దుర్వినియోగమైనట్లు
## నిరూపిస్తే రాజీనామా చేస్తా:మంత్రి సవిత

**వైకాపా నేతలు ఆరోపిస్తున్నట్లు తల్లికి వందనం' నిధులు దుర్వినియోగం అయినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని రాష్ట్ర మంత్రి సవిత అన్నారు.**



అమరావతి, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): వైకాపా నేతలు ఆరోపిస్తున్నట్లు 'తల్లికి వందనం' నిధులు దుర్వినియోగమైనట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంత్రి సవిత అన్నారు. నిరూపించలేకపోతే ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని ప్రశ్నించారు. నిరాధార ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం పెడతామని చెప్పామని.. చేసి చూపించామని పేర్కొన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో తమకు ఓట్లేశారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండాపోయిందంటే.. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో జగన్ గుర్తించాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి సవిత తెలిపారు.

## తిరుమలలో శుక్రవారం రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం

**తిరుమలలో నిన్న (శుక్రవారం) రికార్డు స్థాయిలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.**



తిరుమల, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): తిరుమలలో నిన్న (శుక్రవారం) రికార్డు స్థాయిలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. సాధారణంగా శుక్రవారం అభిషేక సేవ ఉండటంతో భక్తులకు దర్శన సమయం రెండు.. మూడు గంటలకు పైగా తగ్గుతుంది. దీంతో ఆరోజు కేవలం 60వేల నుంచి 65 వేల మంది భక్తులు మాత్రమే స్వామివారిని దర్శించుకుంటారు. అయితే, ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో, వివిధ తితిదే విభాగాల సిబ్బంది సమన్వయంతో ఈ ఏడాది మే, జూన్లో శుక్రవారాల్లో సాధారణం కంటే అదనంగా 10వేల మందికి పైగా భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం లభించింది. వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో భక్తుల తాకిడి మే 15 నుంచి విపరీతంగా పెరిగింది. శుక్రవారాలైన మే 23న 74,374 మంది, మే 30న 71,721 మంది, జూన్ 6న 72,174 మంది, జూన్ 13న 75,096 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు తితిదే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## రాళ్లు, చెప్పులతో దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా:మంత్రి డోలా

**పరామర్శల పేరుతో రౌడీలను తీసుకువచ్చి, నిరసన తెలుపుతున్న మహిళలపై దాడి చేయించింది వైకాపా అధినేత జగనే అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆరోపించారు.**



విజయవాడ, జూన్ 14, (రిపబ్లిక్ న్యూస్): పరామర్శల పేరుతో రౌడీలను తీసుకువచ్చి, నిరసన తెలుపుతున్న మహిళలపై దాడి చేయించింది వైకాపా అధినేత జగనే అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆరోపించారు. పొదిలిలో వైకాపా గూండాల దాడిలో మహిళలు, పోలీసులు గాయపడ్డారని.. దీనిపై జగన్ స్పందించి కనీసం సానుభూతి తెలపకపోగా దొంగే దొంగ అన్నట్టుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వైకాపా గూండాలు మహిళలపై రాళ్లు, చెప్పులతో దాడులు చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. రౌడీలు, మహిళలను కించపరిచే విధంగా వ్యవహరించేవారిని వెనకేసుకొస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేస్తే ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదని మంత్రి హెచ్చరించారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తున్నాం కాబట్టే జగన్ స్వేచ్ఛగా రోడ్లపై తిరగగలుగుతున్నారని అన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఇండస్ట్రీలో ఇలాంటివి సహజం :నాగార్జున

ఏ ఇండస్ట్రీ కూడా అన్నివేళలా అగ్రస్థానంలో ఉండదని నాగార్జున అన్నారు.




'కుబేర సినిమాతో పలకరించడానికి సిద్ధమయ్యారు నటుడు నాగార్జున. ఆయన, ధనుష్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఇండస్ట్రీల్లో పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని ఒడుదొడుకులు సహజమన్నారు. బాలీవుడ్, టాలీవుడ్.. ఏ పరిశ్రమ కూడా ఎప్పటికీ అగ్రస్థానంలో ఉండదన్నారు. దక్షిణాదితో పోలిస్తే బాలీవుడ్ వెనకపడిపోతుందా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఎప్పటికప్పుడు పరిస్థితులు మారిపోతుంటాయని తెలిపారు. “నటుడు, దర్శకులకు వారి కెరీర్లో 4, 5 సంవత్సరాలు బ్యాడ్ టైమ్ ఉంటుంది. వారి సినిమాలు విజయం సాధించకపోవచ్చు. అప్పుడు సినిమా పరిశ్రమ మొత్తం పడిపోయిందని భావిస్తే పొరపాటు అవుతుంది. ప్రేక్షకుల అంచనాలు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయి. ఇప్పుడు 'టూరిస్ట్ ఫ్యామిలీ', 'కోర్టు', ఓటీటీలో 'అనగనగా' సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్నాయి. వారి అభిరుచికి తగినట్లే దర్శక నిర్మాతలు కథలు రూపొందించాలి. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సినిమాలు తెరకెక్కించాలి” అని అన్నారు.ప్రస్తుతం నాగార్జున వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. శేఖర కమ్ముల దర్శకత్వంలో కుబేరలో నటించారు. రజనీకాంత్ హీరోగా నటిస్తోన్న 'కూలీ' లోనూ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఇందులో తన లుక్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉంటుందని ఆయన అన్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో బాలీవుడ్ హీరో ఆమిరాఖాన్ కూడా అతిథి పాత్రలో నటించారు.

## రిపబ్లిక్ సినిమా CINEMA

### సక్సెస్ అంటే.. స్వేచ్ఛగా ఉండడమే: సమంత

గతం కంటే తాను ఇప్పుడు ఎక్కువ సక్సెస్ను సొంతం చేసుకున్నట్లు సమంత తెలిపారు.

తన దృష్టిలో స్వేచ్ఛగా ఉండడమే సక్సెస్ అని చెప్పారు.



స్వేచ్ఛను పొందడమే విజయమన్నారు అగ్ర కథనాయిక సమంత. సమంత ప్రధాన పాత్రలో సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. విరామం తీసుకోవడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. విరామం తీసుకున్న తర్వాత విజయానికి నిర్వచనం మారిందని అర్థమైందన్నారు.”విజయానికి నిర్వచనం ఏంటంటే.. స్వేచ్ఛ అని వెంటనే చెబుతాను. అభివృద్ధి చెందడం, పరిణితి సాధించడం, బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో స్వేచ్ఛ. అదే విజయం. రెండేళ్లుగా నా సినిమా విడుదల కాలేదు. ఈ విరామం సమయంలో నేను స్వేచ్ఛగా ఉన్నాను. నా చుట్టూ ఉన్న వాళ్లు గతంతో పోలిస్తే నేనిప్పుడు విజయం సాధించానని భావించడం లేదు. కానీ, నా దృష్టిలో నేను గతం కంటే ఎక్కువ సక్సెస్ఫుల్లా ఉన్నాను. నేను చేస్తోన్న ఎన్నో పనులు నాకు ఉత్సాహానిస్తున్నాయి. వాటిని పూర్తిచేయడం కోసం ప్రతిరోజు ఎంతో ఆనందంగా నిద్ర లేస్తున్నాను” అని సమంత చెప్పారు. ఇక సినిమా విషయానికొస్తే.. సమంత బిగ్స్క్రీన్పై పూర్తిస్థాయిలో కనిపించి రెండేళ్లు అవుతోంది. ఇటీవల వచ్చిన 'శుభం'లో మాతాజీ అనే అతిథి పాత్రలో మెరిశారు. తొలిసారి నిర్మాణరంగంలోకి అడుగు పెట్టి 'శుభం'తో ప్రశంసలు అందుకున్నారు. అలాగే 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు. ఈ నెలలో ఈ చిత్రం ప్రారంభం కానుంది. దీని తర్వాత వరుస చిత్రాలతో అలరిస్తానని ఇటీవల తెలిపారు.


ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 2004: ప్రపంచ రక్త దాతల దినోత్సవం
- 1864: జర్మన్ సైకియాట్రిస్ట్, న్యూరోపాథాలజిస్ట్ అలోయిస్ అల్జీమర్ జననం (మ.1915).
- 1900: హవాయి అమెరికాలో ఒక భాగమయ్యింది.
- 1926: అమెరికన్ చిత్రకారిణి, ముద్రణకర్త మేరీ కస్సట్ మరణం (జ.1844).
- 1928: దక్షిణ అమెరికా ఖండపు విప్లవకారుడు, రాజకీయ నాయకుడు చే గెవారా జననం (మ.1967).
- 1938: మొట్టమొదటి సూపర్మ్యాన్ పుస్తకం విడుదలయ్యింది.
- 1967: భారతీయ పారిశ్రామికవేత్త, ఆదిత్య బిర్లా గ్రూప్ అధ్యక్షుడు కుమార్ మంగళం బిర్లా జననం.
- 1969: జర్మనీ టెన్నిస్ క్రీడాకారిణి స్టెఫీ గ్రాఫ్ జననం. (చిత్రంలో)
- 1982: ఫాక్ లేండ్ దీవులు, సౌత్ జార్జియా, సౌత్ సాండ్ విచ్ దీవుల లిబరేషన్ రోజు.
- 1777: అమెరికా పతాక దినోత్సవం



రక్తదాతల దినోత్సవం



అలోయిస్ అల్జీమర్



హవాయి



మేరీ కస్సట్



చే గెవారా






సూపర్మ్యాన్ పుస్తకం




కుమార్ మంగళం బిర్లా



స్టెఫీ గ్రాఫ్



ఫాక్ లేండ్ దీవులు,





అమెరికా పతాక దినోత్సవం

## రిపబ్లిక్ స్పోర్ట్స్

# డబ్ల్యూటీసీ ఫైనల్స్.. బీసీసీఐ ఆశలకు ఐసీసీ బ్రేక్..!

వచ్చే మూడు టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్స్ను ఇంగ్లాండ్లో లోనే నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించినట్లు సమాచారం.






సుదీర్ఘ ఫార్మాట్లో డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఎంతో ప్రతిష్టాత్మకం. అందుకే, విశేష ప్రేక్షకాదరణ ఉండే ఈ ఉత్కంఠ పోరుకు ఆతిథ్యమిచ్చేందుకు బీసీసీఐ కూడా ఆసక్తి చూపిస్తోంది. కానీ, భారత్ ఆశలకు ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగానే వచ్చే మూడు సీజన్లలోనూ డబ్ల్యూటీసీ ఫైనల్ను ఇంగ్లాండ్లోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 2021 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్స్ను నిర్వహిస్తున్నారు. 2023-25 సైకిల్లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరుగుతోంది. తాజా సీజన్ తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్ల ఫైనల్ మ్యాచ్లను (సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్) ఇంగ్లాండ్లోనే నిర్వహించారు. అయితే, భారత్లోనూ ఈ ఫార్మాట్కు ఆదరణ పెరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్లకు ఆతిథ్యమిచ్చే అవకాశం కల్పించాలని బీసీసీఐ తమ ఆసక్తిని వ్యక్తంచేసింది. అయితే, ఐసీసీ మాత్రం ఇందుకు సుముఖత చూపలేదని సమాచారం. 2027, 2029, 2031లో జరిగే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ల కోసం ఇంగ్లాండ్కే ఆతిథ్య హక్కులు ఇవ్వాలని ఐసీసీ నిర్ణయించిందట. ఇప్పటికే దీనిపై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. జులైలో సింగపూర్ వేదికగా జరిగే ఐసీసీ వార్షిక సదస్సులో దీన్ని అధికారికంగా ఆమోదించి ప్రకటన విడుదల చేయనున్నారని క్రీడా వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ నాలుగో రోజుకు చేరుకుంది. ఈ పోరులో దక్షిణాఫ్రికా విజయానికి మరింత చేరువైంది. ఇక, 2025-27 సైకిల్ కూడా ఇంగ్లాండ్ లోనే ప్రారంభం కానుంది. జూన్ 20 నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటివరకు టీమ్ ఇండియా రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరినా విజయాన్ని అందుకోలేకపోయింది.

## ఆరోగ్యం


# బాడీ కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా మార్చే ఎండుద్రాక్ష పాలు, ఎలా తయారుచేసి వాడాలంటే

ఎండుద్రాక్ష, పాలు రెండు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని కలిపి తీసుకుంటే మరింత మంచిది. వీటిని తీసుకోవడం వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

ఎండుద్రాక్షప్రయోజనాలు అందరికీ తెలిసినవే. ఇది శరీర పనితీరుకి చాలా మంచివి. ఇందులో బాడీకి హెల్ప్ చేసే ఎన్నో ముఖ్య విటమిన్స్, ఖనిజాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. వీటిని రాత్రుళ్లు పాలలో నానబెట్టి తాగాలి. ఆయుర్వేదం ప్రకారం, రాత్రిపూట ఓ గ్లాసు వేడిపాలు తాగితే మంచి నిద్ర వస్తుంది. ఓ గ్లాసు వేడి పాలలో కొన్ని ఎండుద్రాక్షలు వేసి నానిన తర్వాత తాగాలి. పాలలో వివిధ రకాల పోషకాలు ఈ ఎండుద్రాక్షలోని విటమిన్స్తో కలిపి మీకు డబుల్ బెనిఫిట్స్ని అందిస్తాయి.



### డీటాక్స్




పాలలో ఎండుద్రాక్షని కలిపి తీసుకుంటే బాడీ డీటాక్స్ అవుతుంది. దీనిలోని ఫైబర్ కంటెంట్ శరీరం నుండి విషాన్ని బయటికి పంపిస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కణజాలాలకు నష్టం జరగకుండా నివారిస్తాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని కాపాడతాయి.ఎండుద్రాక్షలో సహజ చక్కెర్లు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. పాలలోని ప్రోటీన్ కంటెంట్ ఎక్కువ సేపు శక్తిగా ఉండడంలో హెల్ప్ చేస్తాయి.

### ఎముకల బలానికి



పాలలో కాల్షియం, విటమిన్ డిలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివి. అదే విధంగా, ఎముకల సాంద్రతని కాపాడడంలో కాపాడతాయి. ఎండుద్రాక్షని రెగ్యులర్గా తీసుకుంటే ఎముకలు బలంగా మారి ఆస్టియోపోరిసిస్ ప్రమాదం తగ్గుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

### కొలెస్ట్రాల్ని తగ్గించి గుండె ఆరోగ్యానికి




ఎండుద్రాక్షని వేడిపాలలో కలిపి తీసుకుంటే గుండె ఆరోగ్యానికి మంచిది. ద్రాక్షలో పొటాషియం కంటెంట్ రక్తపోటుని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కొలెస్ట్రాల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇది గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

### నిద్రలేమికి



నిద్రసమస్యలతో బాధపడేవారు పాలలో ఎండుద్రాక్ష వేసి తాగాలిని దీనిలోని సహజ పదార్థాలు ప్రశాంతంగా మార్చి పట్టేలా చేస్తాయి. ద్రాక్షలో మెలటోనిన్ ఉంటుంది. ఇది నిద్రను నియంత్రిస్తుంది. వేడి పాలలో ఉపశమన గుణాలు ఉంటాయి. రాత్రిపడుకునే ముందు ఈ పాలని తాగితే మంచి నిద్ర వస్తుంది.

### జీర్ణక్రియ




ఎండుద్రాక్షలోని గుణాలు జీర్ణక్రియకి హెల్ప్ చేస్తాయి. వీటిని పాలలో నానబెట్టి తింటే చాలా మంచిది. ద్రాక్షలోని ఫైబర్ కంటెంట్ ప్రేగు కదలికల్ని మెరుగ్గా చేస్తుంది. ప్రోయోటిక్స్ కలిగిన పాలు కడుపు ఆరోగ్యాన్ని కాపాడతాయి. రెండింటిని కలిపి తీసుకుంటే మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. మొత్తం జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది.

### ఎండుద్రాక్షలోని గుణాలు



ఎండుద్రాక్షలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ఐరన్, పొటాషియం, మెగ్నీషయంలు ఎక్కువగా ఉ ంటాయి. పాలలో నానబెట్టినప్పుడు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డిలను కూడా అందిస్తాయి. దీనివల్ల శరీరానికి పోషకాలు అందుతాయి. రాత్రుళ్లు పడుకునే ముందు ఈ పాలను తాగితే చాలా మంచిది.

### ఇమ్యూనిటీ



పాలలో ఎండుద్రాక్షని కలిపి తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్ కంటెంట్ బాడీలోని ఫ్రీ రాడికల్స్తో పోరాడతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇమ్యూనిటీ బలంగా ఉంటే ఇన్ఫెక్షన్స్, వ్యాధులు దూరమవుతాయి.

### చర్మ ఆరోగ్యానికి



ఎండుద్రాక్షలు నానబెట్టిన పాలు తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరగవుతుంది. ద్రాక్షలోని విటమిన్స్, ఖనిజాలు, ముఖ్యంగా విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ చర్మాన్ని కాంతివంతంగా తయారుచేస్తాయి. మీరు దీన్ని రోజూ తీసుకుంటే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. ఇది వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో సాయపడుతుంది. పాలు అందించే హైడ్రేషన్ చర్మాన్ని మరింత కాంతివంతంగా, ప్రకాశవంతంగా మారుస్తుంది.

### ఎలా తయారుచేయాలి



వేడిపాలలో ద్రాక్షని క్లీన్ చేసి వేసి కాసేపు అలానే ఉంచండి. ద్రాక్షలోని గుణాలు పాలలో కలుస్తాయి. ఈ పాలు తాగితే శరీరానికి ఎన్నో లాభాలుంటాయి. రెగ్యులర్గా తాగే నార్మల్ పాల బదులు ఈ పాలని తాగండి. దీంతో చాలా సమస్యలు దూరమవుతాయి.